
www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 7 ఏప్రిల్ 2024
5
చిత్తూరు





బంగారుపాళ్యం వద్ద పొద్దుపొద్దున్నే నిప్పులు కక్కుతూ భగభగమంటున్న సూర్యుడు

నేటి ఓటు.. రేపటి భవిష్యత్తు

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: నేడు పౌరులు వేసే ఓటే రేపటి భవిష్యత్తుకు బాటగా నిలుస్తుంది. ప్రతి ఓటరును చైతన్యం పరిచేందుకు చిత్తూరు నగరపాలక అధికారులు రోజుకో విధంగా వినూత్నంగా కార్యక్రమాలను చేపడుతున్నారు. అందులో భాగంగా శనివారం నగరంలోని కుక్కలపల్లి పోలింగ్ కేంద్రం వద్ద మహిళలకు ఓటు హక్కు, ప్రాధాన్యతను వివరిస్తూ అవగాహన కల్పించారు. కుటుంబ ప్రగతిలో మహిళల పాత్ర ఎంత కీలకమో దేశాభివృద్ధికి ఓటు ద్వారా మహిళలు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. వారితో ప్రతిజ్ఞ చేయించారు. కళాజాత బృందం జానపద గేయాలు పలువురుని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ ఎంహెచ్‌వో, స్వీప్ అసిస్టెంట్ నోడల్ అధికారి చిన్నయ్య, సభ్యులు పాల్గొన్నారు.



భానుడి ప్రతాపం



- రోజురోజుకీ భారీగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలు
- ఎండలతో పెరుగుతున్న వడగాల్పులు
- ఠారెత్తిపోతున్న జనం


ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: వేసవి రానే వచ్చింది. భానుడి భగభగలతో జనం బెంబేలెత్తిపోతున్నారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం 6.30గంటల నుండే సూర్యుడు నిప్పులు కక్కుతూ తన ప్రకోపాన్ని చూపుతున్నాడు. పొద్దుకూకే సమయం 6గంటల వరకూ అదే వేడిమితో విరుచుకుపడుతున్నాడు. పగలంతా ఎండలు, రాత్రైతే ఇళ్లలో ఉక్కపోత, పొద్దుపొద్దున్నే 5గంటల సమయంలో మరికొన్ని చోట్ల మంచు కురుస్తోంది. వాతావరణంలో రోజురోజుకు వింత మార్పులు చోటుచేసుకుండటంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయిపోతున్నారు. ఉదయం 11గంటల లోపు పనులన్నీ పూర్తి చేసుకొని ఇళ్లకు చేరుకుంటున్నారు. ఆ తరువాత సాయంత్రం 4గంటల తరువాత సొంత పనులు చూసుకుంటున్నారు. రాత్రి పగలు ఇళ్లల్లో ఫ్యాన్లు, ఏసీ వినియోగంతో విద్యుత్ వినియోగం కూడా పెరుగిపోతోంది. అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.



12గంటల సమయంలో నిర్మానుష్యంగా వున్న జీడీ నెల్లూరు రహదారి

జీడీ నెల్లూరు వద్ద 6గంటల సమయంలోనూ కప్పుకొని వున్న మంచు

'పట్టు' ఎవరు బిగిస్తారో..



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల సమక్షంలో ఆ పార్టీలో చేరుతున్న ఎమ్మెల్యే ఎం.ఎస్. బాబు



'మేమంతా సిద్ధం' సభలో సీఎం జగన్ సమక్షంలో వైసీపీలో మాజీ ఎమ్మెల్యే లలితకుమారి


ఎవరి ప్రాబల్యం ఎంత..

మారుతున్న రాజకీయ సమీకరణాలతో మాజీ ఎమ్మెల్యేల గోడదూకడాలతో ఎవరి ప్రాభల్యం ఎంత అనేదానికి చర్చలు సాగుతున్నాయి. ఇనాళ్లూ వైసీపీలో ఉన్న ఎంఎస్ బాబు కాంగ్రెస్ గూటికి చేరారు. టీడీపీలో ఉన్న లలితకుమారి వైసీపీలో చేరారు. వీరిద్దరి వల్ల అక్కడి పరిస్థితులు ఎవరికనుకూలం అవుతుందనే ఊహాగానాలతో విశ్లేషకులు పరిపరి విధాలుగా అంచనాలేస్తున్నారు. అంతిమంగా ఎవరు విజయం సాధించినా స్వల్ప మెజారిటీ ఉంటుందనే భావన బలంగా వినిపిస్తోంది.

- గోడలు దూకుతున్న మాజీ ఎమ్మెల్యేలు
- రసవత్తరంగా పూతలపట్టు రాజకీయం
- టికెట్ దక్కకపోవడమే ప్రధాన కారణం

ప్రజాశక్తి-పూతలపట్టు:


ఇనాళ్లూ స్తబ్ధుగా ఉన్న పుతలపట్టు రాజకీయం ఎన్నికల వేళ వేడెక్కుతోంది. మాజీ ఎమ్మెల్యేలు పార్టీలు మారుతుండడం తాజా పరిస్థితిలు చర్చనీయాంశంగా మారాయి. వైసీపీలో టికెట్ దక్కకపోవడంతో కొన్నాళ్లు సైలెంట్‌గా ఉన్న ఎంఎస్‌బాబు శనివారం వైఎస్ షర్మిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మూడు సార్లు టీడీపీ నుంచి వరుస పరాజయం పాలై మరోసారి టికెట్ ఆశించిన లలితకుమారి తాజాగా సీఎం వైఎస్ జగన్ చేపట్టిన 'మేమంతా సిద్ధం' కార్యక్రమంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు.



ఇంటింటి ప్రచారంలో టీడీపీ అభ్యర్థి డాక్టర్ మురళిమోహన్

నియోజకవర్గ పునర్విభజనానంతరం..

2009నుంచి పూతలపట్టు నియోజకవర్గంలో ఎవ్వరూ వరుస విజయాలు సాధించలేదు. టీడీపీ అభ్యర్థి లలితకుమారి వరసగా మూడు సార్లు పరాజయంపాలైయ్యారు. కాగా 2009లో కాంగ్రెస్ నుంచి డాక్టర్ రవి, 2014లో వైసీపీ నుంచి డాక్టర్ సునీల్ స్వల్ప మెజారిటీతో గెలుపొందగా, 2019లో ఎం.ఎస్ బాబు భారీ ఆధిక్యంతో గెలుపొందారు.



ఇంటింటి ప్రచారంలో వైసీపీ అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్

వ్యూహం.. ప్రతివ్యూహాలతో..

పూతలపట్టులో విజ్ఞులైన ఓటర్లు ఒకే వరుస విజయాలు ఇవ్వరనే మౌలిక సూత్రాన్ని ముందే పసిగట్టిన వైసీపీ ఆ దిశగా పావులు కదపుతోన్నట్లు తెలుస్తోంది. 2014గెలిచిన సునీల్‌ని 2019లో పక్కనబెట్టి ఎంఎస్ బాబుకు సీటు కేటాయించారు. ప్రస్తుతం మళ్లీ సునీల్‌కే సీటు ఖరారు చేశారు. పూతలపట్టులో ఎలాగేజా జెండా పాతాలనే లక్ష్యంగా పావులుకదిపిన టీడీపీ 2009నుంచి 3సార్లు పోటీ చేసి పరాజయం పాలైన మాజీ ఎమ్మెల్యే లలితకుమారిని ఈ దఫా పక్కనబెట్టి ఓ ప్రముఖ ఛానల్లో జర్నలిస్ట్‌గా పనిచేసిన డాక్టర్ కలికిరి మురళిమోహన్‌కి టికెట్ ఇచ్చింది. కాగా శనివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు షర్మిల సమక్షంలో ఎంఎస్ బాబు ఆ పార్టీలో చేరారు. దీంతో ఆయన కూడా పోటీలో ఉండే అవకాశం ఉంది.

భానుడితో వాడీ.. ఎన్నికల వేడి..


ప్రజాశక్తి చిత్తూరుఅర్బన్: ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్ది అధికార, ప్రతిపక్షాల మధ్య ఎన్నికల వేడిరోజేసుకుంటోంది. ఇరు పార్టీల మధ్య ఫింఛన్ల రగడ తారాస్థాయి చేరి ఈ పాపం మీదంటే.. మీదే అంటూ అధికార ప్రతిపక్షం సామాజిక ఫింఛన్ దార్ల సానుభూతి పొందే ప్రయత్నాతలు చేశారు. వాలంటీర్ల వ్యవస్థపై తెలుగుదేశం ఈసికి పిర్యాదు చేయడంతో ప్రతి నెలా ఒకటో తారీకున రావాల్సిన ఫింఛన్ ఈ నెల మూడో తేదీ నుండీ పంపిణీ చేయాల్సి వచ్చింది. ఏది ఏమైన్నప్పటికీ ఫింఛన్ల పంపిణీ ఇరు పార్టీల మధ్య అగ్గిరాజేసింది. ఫింఛన్ల కోసం గ్రామ, వార్డు సచివాలయాల వద్దకు వెళ్ళేందుకు వృద్ధులు, వికలాంగులు, వితంతువులు నానా తంటాలు పడాల్సిన పరిస్థితి వచ్చింది. ప్రత్యేక ప్రతిభావంతులు మండుతున్న ఎండల్లో అవస్థలు పడ్డారు.



ఇదిలా ఉంటే వాలంటీర్ల మూకుమ్మడి రాజీనామాలకు పూనుకుంటున్నారు. ఎన్నికల్లో వాలంటీర్లు ఓ పార్టీకి ఏజెంట్లుగా వ్యవహరిస్తురంటూ ప్రతిపక్ష తెలుగు దేశం ఆరోపిస్తుండంతో పాటు వాలంటీర్ల వ్యవస్థపై ఘాటైన విమర్శలు చేయడంతో మనోభావాలు దెబ్బతింటున్నాయంటూ జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో గ్రామ, వార్డు వాలంటీర్లు రాజీనామాలకు పూనుకుంటున్నారు. శనివారం ఒక్క రోజే కుప్పం నియోజకవర్గంలో 384మంది వాలంటీర్లు రాజీనామా చేసిన్నట్లు సమాచారం. వాలంటీర్ల రాజీనామాలతో ఎన్నికల ప్రభుత్వ కార్యక్రమాలు గ్రామ, వార్డు సచివాలయాల్లో స్థభించాయి.

ఊపందుకుంటున్న ఇండియా ఫోరం అభ్యర్థిల జాబితా ప్రకటన కాస్తా అలస్యమైనా ఇండియా ఫోరం అభ్యర్థులు విజయం కోసం జనంలో వెళ్ళేందుకు వామపక్ష పార్టీలతో కలసి ముందుకు సాగేలా ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నరు. పూతలపట్టు మాజీ ఎంఎల్ఏ ఎంఎస్ బాబు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఆ నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలం పెరగనుంది. అలాగే జిల్లాలోని అన్ని నియోజవర్గాలో కాంగ్రెస్ పార్టీ నుండీ పోటీ చేసేందుకు అభ్యర్థిలు ఆసక్తి చూపుతున్నారు. మతోన్మాద బిజేపికి అడ్డుకట్ట వేసి ఇండియా కూటమి అభ్యర్ధులను గెలిపించాలని ఇండియా కూటమిలో భాగస్వాములుగా ఉన్న సిపిఎం, సిపిఐ పార్టీలు పిలుపునిస్తున్నాయి. మతోన్మాద బిజేపితో జతకట్టన తెలుగుదేశం, వైసీపీ అరాచకపాలనతో విసిగిపోయిన ప్రజలు ప్రత్యామ్నయ రాజకీయాల వైపు ఆసక్తిగా చూపుతున్నారు.

విద్యార్థికి పాము కాటు



విద్యార్థిని పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ శ్రీకాంత్

ప్రజాశక్తి-గుడిపల్లి:

ద్రవిడ విశ్వవిద్యాలయంలో ఓ విద్యార్థి పాము కాటుకు గురైయ్యాడు. శుక్రవారం రాత్రి ఈ సంఘటన జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. వర్సిటీలోని హాస్టల్ గదిలోకి ఓ పాము చొరబడింది. ఎంబీఏ చదువుతున్న బాబు అనే విద్యార్థికి కాటు వేసింది. దీంతో అప్రమత్తమైన సహచర విద్యార్థులు బాబును ఆసుపత్రికి తరలించారు. పామును అక్కడే కొట్టి చంపేశారు.

విద్యార్థికి ఎమ్మెల్సీ పరామర్శ


స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థి బాబును ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్ శనివారం పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. కాగా విద్యార్థికి ప్రాణాపాయం లేదని వైద్యులు వెల్లడించారు.

మేమున్నాం.. నిర్భయంగా ఉండండి..

- రాత్రివేళ పోలీసుల కవాతు

ప్రజాశక్తి-పూతలపట్టు:

2024ఎన్నికల నేపథ్యంలో ముందస్తు చర్యలో భాగంగా రాత్రి వేళల్లో ప్రత్యేక పోలీసు బలగాలు సీఐ సుదర్శన ప్రసాద్ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. శనివారం రాత్రి పూతలపట్టులోని పుర వీధుల్లో కవాతు నిర్వహించారు. ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా యధేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. మేమున్నామంటూ భరోసా కల్పించారు.



పండుగ పూట.. ధరల వాత





- ఆకాశాన్నంటుతున్న కూరగాయల రేట్లు
- ఆందోళనలో పేద ప్రజలు

ప్రజాశక్తి-సోమల: ఉగాది పండుగ నేపథ్యంలో నిత్యావసరాలతో పాటు కూరగాయల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఈ నెల 9న ఉగాధి పండుగ జరగనుంది. దీంతో మండలాల్లో వారపు సంతల్లో కూరగాయలు, సరుకులు కొనుగోలు చేసేందుకు ప్రజలు పెద్దఎత్తున వస్తున్నారు. శనివారం సోమల మండలంలో జరిగిన వారపు సంతలో కూరగాయలు అత్యధిక రేట్లు పలికాయి. వంకాయ, బీరకాయ, బెండకాయ, గోరుచిక్కుడు, మునక్కాయ, బీన్స్, ముల్లంగి తదితర కూరగాయలు కిలో రూ.60 నుంచి రూ.80 వరకు అమ్ముతుండడంతో కొనుగోలుదారులు ధరలను చూసి బెంబేలెత్తిపోయారు. వారికి కావాల్సినంత కాకుండా కొంతమేర మాత్రమే కొనుగోలు చేయడం జరిగింది. ఎర్రగడ్డలు రూ.100లకు 4కిలోలు, తెల్లగడ్డలు గరిష్టంగా కిలో రూ.200 నుంచి రూ.220 వరకు అమ్ముడుపోయింది. పండుగ పూట కూరగాయలు కొనుగోలు చేయడానికి వచ్చిన ప్రజలు ఒకింత నిరాశ చెందారు. వంట నూనెలు, పప్పు దినుసులు కూడా అధిక ధరలు పలుకుతుండడంతో మధ్యతరగతి పేద కుటుంబాల వారు కొనడానికి కాస్తంత సందేహ పడుతూ పండుగ నేపథ్యంలో తప్పనిసరి పరిస్థితులలో కొనాల్సి వచ్చిందని వాపోయారు. ఆకుకూరలు, తమల పాకులు నిమ్మకాయలు కూడా ధరలు అధికంగా పలికాయి. ఉగాది పండుగ తెలుగు వారికి ఎంతో అధిక ప్రాధాన్యమైన పండుగ కావడంతో మధ్యతరగతి పేద కుటుంబాల వారు తప్పనిసరి పరిస్థితులలో నిత్యవసర సరుకులను అధిక ధరలైనా కొనుగోలు చేయడం కనిపించింది.

శ్మశానం ఆక్రమిస్తున్నారని ఫిర్యాదు

ప్రజాశక్తి-కార్వేటినగరం: తమ గ్రామానికి చెందిన శ్మశాన వాటిక స్థలాన్ని ఓ రైతు ఆక్రమించాడని మండలంలోని టికెఎంపేట సర్పంచ్ గోవిందమ్మ, గ్రామస్తులు అధికారులను ఫిర్యాదు చేశారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎస్ఐ, డిప్యూటీ తహశీల్దార్‌లకు శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ విషయంగా ఫిబ్రవరి 26న జిల్లా కలెక్టరేట్‌లో అర్జీ ఇవ్వడం జరిగిందని, ఆ తరువాత సర్వేయర్ సురేష్ సర్వే చేసి రైతుకు అనుకూలంగా చేశారని ఆ గ్రామస్తులు ఆరోపించారు. మర్చి 4వ తేదీన స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కి మళ్లీ అర్జీ ఇచ్చి విషయం తెలపగా జిల్లా సర్వేయర్ నగిరి నుంచి సూపర్వైజర్‌ను పంపించి సర్వే చేయిస్తామని చెప్పినట్లు తెలిపారు. ఇంతలోని ఆ రైతు జెసిబి ద్వారా స్మశానం భూమిని చదును చేసి కంచె నిర్మించుకున్నట్లు వివరించారు. సర్వేస్ చేసేంతవరకు స్మశాన భూమిలో వేసిన కంచె తొలగించాలని అధికారులను కోరారు.



డిటికి వినతి పత్రం అందిస్తున్న గ్రామస్తులు

ఇండియా ఫోరం అభ్యర్థులను గెలిపించుకుందాం



అభివాదం చేస్తున్న ఇండియా ఫోరం పార్టీల నాయకులు

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్:

దేశ రక్షణ, మతోన్మాద ప్రమాదం నుంచి దేశాన్ని రక్షించుకొనేలా ఇండియా ఫోరం అభ్యర్థులను గెలిపించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక గాంధీరోడ్డులో ఇండియా ఫోరం కాంగ్రెస్ అభ్యర్థి టికారామ్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి గంగరాజు మాట్లాడుతూ నేటి పరిస్థితుల్లో బిజేపి దేశాన్ని విచ్ఛినం చేసేలా మతోన్మాదాన్ని ముందుకు తీసుకొస్తోందన్నారు. దేశ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ఫోరాటాలు చేస్తున్నారని పోరాడి సాధించుకున్న హక్కులను హరించేలా కార్మిక చట్టాల్లో మార్పులు, రైతులను ఇబ్బంది కల్పించేలా చట్టం తీసుకొచ్చిందన్నారు. రైతులు విరోచితం పోరాటం ఆదర్శమన్నారు. హిందు మతాన్ని అడ్డంపెట్టుకొని బిజేపి సాగిస్తున్న అరాచకాలకు అడ్డుకట్టువేసేలా ఇండియాకూటమి ఈ ఎన్నికల్లో విజయం సాధించాల్సిన అవసరముదన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం బీజేపి, జనసేన పొత్తుతో ప్రజల్ని మోసం చేస్తుంటే.. మరోవైపు వైకాపా అరచకాలకు అడ్డుఅదుపు లేకుండాపోతోందన్నారు. వచ్చే ఎన్నికల్లో దేశంలో, రాష్ట్రంలో బిజేపికి ఓటర్లు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఇండియా ఫోరం అభ్యర్థి టికారామ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేలా వామపక్ష పార్టీలతో కలసి జనం ముందుకు వెళ్ళనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు సురేంద్రన్, సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజు, నాయకులు రమాదేవి, విజగౌరి, గోపినాథ్ కాంగ్రెస్ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు కాణిపాకం ధనలక్ష్మిలు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ


పోలింగ్ కేంద్రాలు తనిఖీ చేస్తున్న ఎంఈవో

ప్రజాశక్తి-సోమల: మండలంలో ఏర్పాటు చేసిన పలు పోలింగ్ కేంద్రాలను ఎంఈవో శివరత్నమ్మ శనివారం తనిఖీ చేశారు. అక్కడ ఏర్పాట్లును పరిశీలించారు. కల్పిస్తున్న సౌకర్యాలను ఆరాదీశారు. ఓటర్లకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.

మంచి చేశాం.. ఆదరించండి: డిప్యూటీ సీఎం



ప్రజాశక్తి-వెదురుకుప్పం: ప్రజలందరికీ మంచి చేశామని, ఎన్నికల్లో ఆదరించి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మిని గెలిపించాలని డిప్యూటీ సీఎం నారాయణస్వామి కోరారు. మండలంలోని పచ్చికాపల్లం పంచాయతీలో శనివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కృపాలక్ష్మి ఓటర్లను అభ్యర్థించారు.

వలంటీర్ల రాజీనామా

ప్రజాశక్తి-సోమల: మండలంలోని మూడు సచివాలయాలు సంబంధించిన 23మంది వలంటీర్లు శనివారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఆయా పరిధిలోని పంచాయతీ కార్యదర్శులను అందించారు.

ఇఫ్తార్ విందులో కాంగ్రెస్ అభ్యర్థి


ఉపవాస దీక్షలో పాల్గొన్న శివశంకర్

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: రంజాన్ ఉపావాస దీక్షలు సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో కాంగ్రెస్ పార్టీ పలమనేరు ఎమ్మెల్యే అభ్యర్థి శివశంకర్ పాల్గొన్నారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు ధనంజయ గౌడు ఆధ్వర్యంలో శివశంకర్ మైనారిటీలను పరిచయం చేసుకొన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'సౌకర్యాలను తెలియజేయండి'



ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్: ఆసుపత్రిలో కల్పిస్తున్న సౌకర్యాలను పోస్టర్ల ద్వారా ప్రదర్శించాలని జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ వెంకటప్రసాద్ అన్నారు. శనివారం బంగారుపాళ్యం వైద్య పరిషత్‌లోని ఐసిటిఎస్ కేంద్రాన్ని, ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రజలకు వైద్యం అందించేందుకు అన్ని వసతులు ఏర్పాటు చేశామని అదేవిధంగా ఆసుపత్రికి వచ్చేవారికి చిరునవ్వుతో వైద్యం అందించాలన్నారు. అందువల్ల వారి వ్యాధి సగం నయమైతుందని మిగతా సగం మందుల ద్వారా నయమైతుందని అన్నారు. అనంతరం పలు రికార్డులను ప్రభుత్వం అందిస్తున్న పోస్టర్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ శిరీష, డిపిఎమ్‌వో మణి, సిబ్బంది శివకుమార్, ప్రకాష్, జయచంద్ర, భువన తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: మండలంలోని అక్కనగారి పల్లి ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో పిల్లలచే సాంస్కృతిక కార్యక్రమాలు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం పిల్లలందరికీ ఎంఈఓ ఆంజనేయులు శెట్టి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం గంగాధరం, పిఆర్‌టియు మండల అధ్యక్షుడు చెన్నకేశవరెడ్డి, ఉపాధ్యాయులు రెడ్డమ్మ, వరదరెడ్డి, సిఆర్పిలు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని తీర్థం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. నా ఆరోగ్యం నా హక్కు థీమ్ గురించి వివరించారు. పూర్తి ఆరోగ్యం కోసం సురక్షిత తాగునీరు, స్వచ్ఛమైన గాలి, పోషకాహారం, శారీరక శ్రమ ఉండాలని వైద్య సిబ్బంది వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది కాంతమ్మ, ఆశాలు పాల్గొన్నారు.

మౌలిక వసతులు లేకపోతే సెక్టోరల్ అధికారులదే బాధ్యత

- ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట శివ

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పన లేకపోతే సెక్టోరల్ అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట శివ అన్నారు. గంగాధర నెల్లూరు తహశీల్దార్ కార్యాలయంలో శనివారం సెక్టోరల్ అధికారులతో రిటర్నింగ్ అధికారి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సెక్టోరల్ అధికారులుగా నియమించబడ్డ వారందరు ఆయా శాఖల పనులు పక్కన పెట్టేసి వారికి కేటాయించిన ఎన్నికల బాధ్యతలను అప్పగించిన పనులను సకాలంలో పూర్తి చేయాలని చెప్పారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో తాగునీటి వసితి, వృద్ధుల, వికలాంగులకై ర్యాంప్‌లను టాయిలెట్లు సౌకర్యం సక్రమంగా ఉందా లేదా చూసుకోవాలి ఏదైనా సౌకర్యం పెండింగ్ ఉంటే ఆయా మండలాల సెక్టోరల్ అధికారులు చురుగ్గా ఉండి పనులు విజయవంతంగా పూర్తి చేస్తే వారి సహకారమే నాకు కొండంత బలమని చెప్పారు. సమావేశంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రవి, డిటి తులసిరామ్, ఎన్నికల డిటి విజయ్‌కృష్ణ, ఏఎస్ఓ ఆనంద్ మోహన్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటశివ

కాంగ్రెస్‌లో చేరిక


కాంగ్రెస్‌లో చేరుతున్న ఎమ్మెల్యే ఎంఎస్ బాబు


కాంగ్రెస్‌లో చేరుతున్న ప్రసన్నకుమార్

ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్: పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు శనివారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కడప జిల్లా పర్యటనలో ఉన్న పిసిసి అధ్యక్షులు షర్మిల సమక్షంలో ఆ పార్టీలో చేరారు. ఆయనతో పాటు జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మీ ప్రసన్నకుమార్, మాజీ ఎంపిపి రవిలు చేరారు.

ఉదారతను చాటుకున్న టీడీపీ ఎంపీ అభ్యర్థి



ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: తండ్రి అకాల మరణం చెంది, తల్లి దూరమైన ఆరేళ్ల చిన్నారికి టీడీపీ చిత్తూరు ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాద్‌రావు ఆర్థిక సాయం చేశారు. తల్లిదండ్రులను కోల్పోయిన ఆ చిన్నారి శనివారం ప్రసాద్‌రావును ఆశ్రయించింది. దీంతో చలించిపోయిన ఆయన రూ.20వేల ఆర్థిక సాయాన్ని అందజేసి ఉదారతను చాటుకున్నారు.

కల్తీ మద్యం అమ్ముతూ ప్రజలతో చెలగాటమా..?

- ప్రభుత్వంపై జీడీ నెల్లూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ ధ్వజం
- మద్యం పారబోసి నిరసన

ప్రజాశక్తి-వెదురుకుప్పం: కల్తీ మద్యం అమ్ముతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని జీడీ నెల్లూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ అన్నారు. శనివారం మండలంలోని వెదురుకుప్పం, గుండుపల్లి, చిన్నమ్మరెడ్డి కండ్రిగ, చవటగుంట గ్రామాల్లో 'బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ', 'మన ఇంటికి మన థామస్' కార్యక్రమాన్ని నిర్వహించారు. క్లస్టర్ ఇన్‌చార్జ్ మోహన్‌మురళి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. థామస్‌కు ఘజమాలతో స్వాగతం కలికారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు.


థామస్ సమక్షంలో టీడీపీలో చేరుతున్న పరమేశ్వర్‌రెడ్డి


కల్తీ మద్యం పారబోసి నిరసన తెలుపుతున్న థామస్, నాయకులు

అనంతరం మండల కేంద్రంలో కల్తీ మద్యాన్ని నేల పోసి నిరసన తెలిపారు. వెదురుకుప్పంకి చెందిన మాజీ మిలటరీ విశ్రాంతి ఉద్యోగి బండి పరమేశ్వర్ రెడ్డి తన అనుచరులతో కలిసి థామస్ సమక్షంలో టీడీపీలో చేరారు.

స్పందన భవనం పరిశీలన

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్:
జిల్లా కలెక్టరేట్‌లోని కొత్త స్పందన హల్ నందు 2024 ఎన్నికలకు సంబంధించి ఏర్పాటు చేసిన ఎలక్షన్స్ కంట్రోల్ రోమ్‌ను శనివారం డిఆర్‌వో పుల్లయ్య పరిశీలించారు. ఎన్నికలకు సంబంధించి ఏర్పాటు చేసిన వివిధ రకాల టిమ్స్ నోడల్ అధికారులతో పాటుగా వారికి కేటాయించిన సిబ్బంది ఎలక్షన్స్ కంట్రోల్ రూమ్ నందు 24/7 షిఫ్టుల వారిగా విధులు నిర్వహించాలని సంబందితా నోడల్ ఆఫీసుర్లును ఆదేశించారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చినప్పటి నుండి మోడల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్ అములలోకి వచ్చిందని, ఎన్నికల షెడ్యూల్ వచ్చినప్పటి నుంచి టిమ్స్‌కు సంబంధించి ఇప్పటి వరకు అన్ని రకాల వివరాలను సిద్ధంగా ఉంచుకోవలన్నారు. అంతకు ముందు వివిధ టీమ్ నోడల్ అధికారుల వారిగా పరిశీలించి కంప్యూటర్స్ సిస్టమ్స్‌ను ఇంకా ఎవరైనా ఏర్పాటు చేసుకోకుంటే వెంటనే ఏర్పాటు చేసుకోవాలని నోడల్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, జేసి, డిఆర్‌వో కంట్రోల్ రూమ్‌ను తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. ఆ సమయంలో డ్యూటీలో ఉండవలసిన అధికారి లేదా సిబ్బంది డ్యూటీలో లేకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

తిరుపతి డిపో గ్యారేజ్ పరిశీలించిన డిపిటిఒ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ :
తిరుపతి జిల్లా డిపిటిఓ చేంగల్ రెడ్డి తిరుపతి డిపో గ్యారేజ్ ను సందర్శించారు. కొత్తగా డిపోకు కేటాయించిన అల్ట్రా డీలక్స్ బస్సును వాటిలో ఉన్న సౌకర్యాలను పరిశీలించి, డిపోలో గ్యారేజ్, డ్రైవర్ కండక్టర్ సిబ్బందితో సమీక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్, కండక్టర్, గ్యారేజ్ సిబ్బందికి రానున్న వేసవిలో ఎండ తీవ్రతల దష్ట్యా వడదెబ్బ నుండి తమను తాము రక్షించు కోవడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేస్తూ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా పంపిణీ చేయబడిన ఓఆర్ఎస్ పాకెట్స్ ను అందజేశారు. ప్రస్తుతం మార్చి 16 నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున ప్రభుత్వ ఉద్యోగస్తులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏ ఏ చర్యలు ఉల్లంఘనల కిందకు వస్తాయో వాటిని తెలిపి, కోడ్‌ను అనుసరించాలన్నారు.

చిత్తూరును అభివృద్ధి పథంలో నడిపిస్తా: గురజాల



ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: చిత్తూరు ప్రజలు ఒక అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపిస్తే చిత్తూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని టీడీపీ చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్‌మోహన్ అన్నారు. శనివారం ఎంపీ అభ్యర్థి ప్రసాద్‌రావుతో కలిసి గుడిపాల మండలంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. అంతకు ముందు వారికి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి దిశాగా అడుగులు వేయాలంటే సుధీర్ఘ రాజకీయ అనుభవం వున్న చంద్రబాబు సీఎం కావాలని స్పష్టం చేశారు. అందుకు ప్రజలంతా విజ్ఞతతో ఆలోచన చేసి సైకిల్ గుర్తుకు ఓటేయాలని కోరారు.

చిత్తూరుఅర్బన్: టీడీపీ అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలే పార్టీని అధికారంలోకి తీసుకొస్తాయని టిడిపి చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ సతీమని ప్రతిమ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం స్థానిక ఎనిమిదో వార్డు వెంగళరావు కాలనీల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

దొంగతనాలకు పాల్పడుతున్న యువకుల అరెస్ట్

ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్: దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు బంగారుపాళ్యం సీఐ లక్ష్మయ్య తెలిపారు. శనివారం ఆయన తెలిపిన వివరాల మేరకు.. ఏప్రిల్ 1న రాత్రి బంగారుపాళ్యం మండలంలోని తిమ్మోజిపల్లి, ఇంద్రనగర్ వద్ద వాహనాలు ఆపి నిద్రిస్తున్న లారీ డ్రైవర్, క్లీనర్‌లపై కత్తులతో బెదిరించి వారి వద్ద నుంచి రూ.4వేలు, రెండు సెల్‌ఫోన్‌లను దోచుకెళ్లిన విషయంగా బాధితులు ఫిర్యాదు చేశారు. ఆమేరకు రంగంలోకి దిగిన పోలీసుల బృందం యువకుల కోసం గాలింపు చేపట్టారు. శుక్రవారం సాయంత్రం కేజీ సత్రం వద్దనున్న ఓ డాబా వద్ద ఆ యువకులను పోలీసులు గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకొని విచారించగా మరో రెండు స్థలాల్లో చోరీలకు పాల్పడినట్లు నేరం అంగీకరించారని సీఐ వివరించారు. పట్టుబడిన వారిలో చిత్తూరు రైల్వే గేట్ ప్రాంతానికి చెందిన చంద్రన, గంగాధర్ నెల్లూరుకు చెందిన గోపీనాథ్, చిత్తూర్ జెండా మాను వీధికి చెందిన దినకర్‌గా గుర్తించారు. ఈ ముగ్గురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ మీడియాకు వివరించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ప్రజాశక్తి-పలమనేరు, బైరెడ్డిపల్లి: పలమనేరు-కుప్పం జాతీయ రహదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. జాతీయ రహదారిలోని పలమనేరు మండలం కొలమాసనపల్లి సమీపంలోని పెట్రోల్ బంక్ వద్ద ప్రమాదం జరిగింది. బైరెడ్డిపల్లి మండలం మాట్లపల్లికి చెందిన శ్రీధర్‌రెడ్డి తన ద్విచక్ర వాహనంలో పెట్రోల్ కోసం బంక్ వద్దకు వెళుతుండగా ఓ వోల్వో బస్సు ఢీకొంది. ప్రమాదంలో శ్రీధర్‌రెడ్డి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు. శ్రీధర్‌రెడ్డి బీటెక్ చదువుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

అక్రమ మద్యం పట్టివేత

ప్రజాశక్తి-రామకుప్పం: అక్రమంగా తరలిస్తున్న మద్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు. శనివారం ఆయన వివరాలను వెల్లడించారు. మండలంలోని ఆరుమానిపెంట సమీపంలో అక్రమంగా కర్నాటక మద్యాన్ని తరలిస్తున్న లోకేష్‌ను అరెస్ట్ చేశామన్నారు. అతని వద్ద నుంచి 358టెట్రా ప్యాకెట్‌లు, రూ.35వేల విలువైన మద్యాన్ని, బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. అతినిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

'టీడీపీని ఆదరించండి'

ప్రజాశక్తి-రామకుప్పం: గ్రామ స్థాయిలో అభివృద్ధి పనులు జరగాలంటే ప్రతి ఒక్కరూ టీడీపీ, జనసేన కూటమిని ఆదరించాలని టీడీపీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, మాజీ ఎంపీపీ అంజనేయ రెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ సీతాపతిలు కోరారు. శనివారం పట్టణంలోని దిగువ వీధి, కుమ్మర వీధి, వైశ్య వీధుల్లో నిర్వహించిన శంఖారావం కార్యక్రమంలో సూపర్ సిక్స్ పథకాల్ని ఇంటింటా వివరించారు. కార్యక్రమంలో పద్మనాభ రెడ్డి, రామకృష్ణా, సలాం సాబ్, దయా, సుబ్రీ, రమేష్, సతీష్, అవినాష్, బాబు, ఆదిల్, మంజు, మురళి, పద్మమ్మ, నరసింహ పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి



ప్రజాశక్తి - గూడూరు టౌన్ : విద్యార్థులు ఎప్పటి కప్పుడు సాంకేతిక పరిజ్ఞానాన్ని అవగాహన చేసుకోవాలని సిఫాల్ హెర్బల్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో యలవర్తి విద్యాసాగర్ పేర్కొన్నారు. గూడూరులోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ స్థాయి సాంకేతిక సింపోసియం శనివారం నిర్వహించారు. ఈ సదస్సుకు సిఫాల్ హెర్బల్ ప్రైవేట్ లిమిటెడ్ సిఈఓ వై విద్యాసాగర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్య, ప్రస్తుతం పరిస్థితులకు అనుగుణంగా భవిష్యత్తు తరాలకు ఇంజనీర్ల ఆవశ్యకత సాంకేతికతలో ఉన్న మార్పులు, అవలంబిస్తున్న పరిస్థితులు సంప్రదాయ తయారీ ప్రక్రియను అర్థం చేసుకోవడం గురించి వివరించారు. డేటా సైన్స్ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్‌లో ఉద్యోగ అవకాశాలను వాటి ఆవశ్యకత గురించి తెలిపారు. ఈ సదస్సుకు దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ఇంజనీరింగ్ కళాశాలల నుండి 400 మంది విద్యార్థులు, 800 మంది నారాయణ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు పేపర్ ప్రెసెంటేషన్ పోస్టర్ ప్రెజెంటేషన్ టెక్నికల్ క్విజ్ ఫ్యాషన్ షో స్పాట్, ఈవెంట్స్ వంటి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవి ప్రసాద్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ అన్ని విభాగా లలో ఇలాంటి సదస్సులు తరచూ నిర్వహిస్తు న్నామని తద్వారా విద్యార్థులు, నిపుణులు, పరిశోధకులు, అభ్యా సకులు ఒకచోట చేరుతారని ఒక నిర్దిష్ట రంగం క్షేత్రం లేదా అంశం లోని పరిశోధన ఫలితాలు చర్చించడం, జ్ఞానం మార్పిడి చేయడం సింపోసియం ఉద్దేశం అని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకొని భవిష్యత్తులో మంచి ఉద్యోగ అవకాశాలు పొందేందుకు సింపోసియం ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ పోటీలో పాల్గొనడం ద్వారా వారి నైపుణ్యాలను ప్రదర్శించడం, మెరుగుపడుతుందని తెలిపారు. వివిధ విభాగలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను మెరిట్ సర్టిఫికెట్స్ అందించారు. హాజరైన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు.

ఆరోగ్య సురక్ష శిబిరానికి విశేష స్పందన


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

ప్రజాశక్తి -సత్యవేడు: సత్యవేడు మండలం అలివేలు మంగాపురం గ్రామంలో శనివారం నిర్వహించిన ఆరోగ్య సురక్ష శిబిరానికి రోగుల నుంచి విశేష స్పందన లభించింది. ఏఎం పురం గ్రామ సచివాలయ ప్రాంగణంలో ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రెండో విడత ఆరోగ్య సురక్ష శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాసుకుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోనే పేద రోగులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఆరోగ్య సురక్ష శిబిరాలను నిర్వహిస్తోందన్నారు. శిబిరంలో 11 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తు న్నామని, ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్య సురక్ష మొదటి విడత కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించిందని, దీన్ని దృష్టిలో వుంచుకొని ఆరోగ్య సురక్ష రెండో విడత శిబిరాలను ఏర్పాటు చేశామని తెలిపారు. క్యాంపులో రోగులకు వైద్య పరీక్షలతో పాటూ ఉచిత మందులు, శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్ చేయించుకోవడానికి రెఫర్ చేస్తున్నామని తెలిపారు. పేద రోగులు ఆస్పత్రి చుట్టూ తిరగకుండా వైద్యులే ప్రజల వద్దకే వైద్యచికిత్స అందించడం ఈ క్యాంపు ముఖ్య ఉద్దేశమన్నారు. దీంతో పాటు కంటి వైద్య శిబిరాలు, నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రోగులను దాసుకుప్పం పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ మురళీకృష్ణ, సత్యవేడు ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల వైద్యులు డాక్టర్ విద్యాసాగర్ రోగులను పరీక్షించి ఉచిత మందులు పంపిణీ చేశారు. దీంతో పాటు రోగులకు అవసరమైన బిపి, షుగర్, హిమోగ్లోబిన్ తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరానికి వచ్చిన మహిళలు 164 మంది, పురుషులు 110 మంది, విద్యార్థ ఏడుగురు, మరో 14 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాసుకుప్పం పిహెచ్‌సి ఎంపిహెచ్ఈఓ సుబ్రమణ్యం,హెల్త్ అసిస్టెంట్ షణ్ముగం, ఫార్మాసిస్టు భార్గవి, ఎంఎల్ హెచ్‌పి సౌమ్య, ఏఎన్ఎం రేణుక, ఆరోగ్య మిత్ర మునెమ్మ, ఆశా వర్కర్లు మరియు, బుజ్జమ్మ పలువురు రోగులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా పోస్టులపై ఫిర్యాదు




ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్:
టీడీపీ పార్టీకి, చిత్తూరు అభ్యర్థికి ప్రజాక్షేత్రంలో బలం, మద్దతు లేకనే సోషల్ మీడియాలో తప్పుడు సమాచారాలను ప్రచారానికి పూనుకుంటున్నారని వైసీపీ నాయకులు ఆరోపించారు. ఆ మేరకు సోషల్ మీడియా పోస్టులపై శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ పార్టీ అభ్యర్థి విజయానందరెడ్డికి ప్రజలలో లభిస్తున్న ఆదరణను జీర్ణించుకోలేక పెయిడ్ పోస్ట్‌లతో తమ అక్కసును వెళ్లగక్కుతున్నారని వారు తెలిపారు. ఈ పోస్టులు స్వయానా తెదేపా అభ్యర్థికి చెందిన ఇన్స్టాగ్రామ్, ఫేస్‌బుక్ అకౌంట్‌లలోనూ అసభ్యంగాను, వ్యక్తిగతంగానూ కించపరుస్తూ పోస్ట్‌లు చేస్తున్నట్లు చెప్పారు. అతనితో పాటు ఆ పార్టీకి చెందిన కొంతమంది పెయిడ్ కార్యకర్తలతో తమ స్థాయికి తగ్గట్టుగా అత్యంత దిగజారి పోస్ట్‌లు పెట్టి ప్రజలను తప్పుద్రోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో వైసీపీ జిల్లా మాజీ అధ్యక్షురాలు గాయత్రీ దేవి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాహుల్ రెడ్డి, వైసీపీ నాయకులు బాబి, లీగల్ సెల్ అడ్వకేట్ సూరి, కార్పొరేటర్ మధు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలపై అవగాహన

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: ఏర్పేడు మండలంలోని అంజిమేడు గ్రామ పంచాయతీలో రేణిగుంట డిఎస్‌పి భవ్య కిషోర్, ఏర్పేడు సీఐ శ్రీరామ శ్రీనివాస్, ఎస్ఐ ఆధ్వర్యంలో 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రజలకు అవగాహన ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విజయానికి దోహదపడండి: డాక్టర్ మురళీమోహన్

ప్రజాశక్తి-పూతలపట్టు: త్వరలో రానున్న సార్వత్రిక ఎన్నికలకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు సంసిద్ధం కావాలని, గ్రామీణ స్థాయిలో నాయకులు పూతలపట్టులో సైకిల్ గెలుపు దిశగా భాధ్యతగా పని చేయాలని పూతలపట్టు టిడిపి, జనసేన, బిజెపి పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళిమోహన్ కేడర్‌ను కోరారు. శనివారం పూతలపట్టు మండల కేంద్రంలోని బాలాజీ కళ్యాణ మండపంలో టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్‌షాప్‌కు చిత్తూరు పార్లమెంటు అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాద్ రావు, పూతలపట్టు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కూడా ముఖ్య అతిధులుగా హాజరై వర్క్‌షాప్‌లో పాల్గొని, నాయకులకు, కార్యకర్తలకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న పూతలపట్టు నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌ఛార్జ్, యూనిట్ ఇన్‌ఛార్జ్, బూత్ ఇన్‌ఛార్జ్, పార్టీ సీనియర్, ముఖ్య నాయకులకు ట్రైనింగ్ విభాగ ప్రతినిధులు డాక్టర్ గమనం, పసుపులేటి పాపారావు, బాలాజీలు రానున్న ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి కార్యాచరణ చేపట్టాలనే విషయంపై శిక్షణ ఇచ్చారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ మురళిమోహన్

అన్నదానం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ :
గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు గౌడ్ ఆధ్వర్యంలో పేదలకు శనివారం అన్నదానం నిర్వహించారు. గూడూరు పివిసి పార్క్ ఎదురుగా సిద్దయ్య గౌడ్ మనవడు పృథ్వి పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పది అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దయ్య గౌడ్, చిరంజీవి, మురళి, అనిల్, సాయి లక్ష్మీ గౌడ్ పాల్గొన్నారు.